Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 162 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 1 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# 45 రోజుల్లోగా సరిహద్దుల్లో కంచె, అవినీతిపరులకు జైలు... అమిత్‌షా



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, అవినీతిపరులను ఒకరి తరువాత మరొకరిని జైలుకు పంపుతుందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ చొరబాట్లకు కళ్లెం వేస్తూ 45 రోజుల్లోనే రాష్ట్రంలో సరిహద్దు కంచె వేస్తామని చెప్పారు. ఉత్తర 24 పరిగణాల జిల్లా బ్యారక్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన పార్టీ కార్యకర్తల సమావే శంలో అమిత్‌షా మాట్లాడుతూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 39 శాతం ఓట్ షేర్ సాధించిందని, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 సీట్లు గెలుచుకుని 38 శాతం ఓట్ షేర్ రాబట్టిందని గుర్తు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, 50 శాతానికి పైగా ఓట్లను బీజేపీకి గెలుచుకుంటుదని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అవినీతిలో కూరుకుపోయిందని, కోల్‌కతాలోని ఆనందపూర్‌లో జరిగిన ఫ్యాక్టరీ ప్రమాదంలో 25 మంది వర్కర్లు అగ్నికి ఆహుతి కావడానికి మమతాబెనర్జీ ప్రభుత్వానిదే బాధ్యతని, అది ఎంతమాత్రం ప్రమాదం కాదని, మమత అవినీతే ఈ విషాద ఘటనకు కారణమని ఆరోపించారు. అవినీతిని మమతా సర్కార్ వ్యవస్థీకృతం చేసిందని, రూ.1,000 కోట్లకు పైగా అవినీతి జరిగినా చూసీచూడనట్టు ముఖ్య మంత్రి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వివిధ అవినీతి ఆరోపణ లపై టీఎంసీ నేతలు జైళ్లలో ఉన్నారని, ఈసారి కూడా వారికి టిక్కెట్లు ఇస్తారా? అని అమిత్‌షా ప్రశ్నించారు. అవినీతి అంశాల్లో తన మేనల్లుడి పేరు బయటకు రాకుండా జైలులో ఉన్న నేతలం దరికీ మమతా బెనర్జీ టిక్కెట్లు ఇవ్వనున్నారని అన్నారు. బెంగాల్ చొరబాట్లు దేశభద్రతకే ప్రమాదంగా పరిణమించనున్నట్టు చెప్పారు. కోర్టు ఉత్తర్వుల తర్వాత కూడా సరిహద్దు జిల్లాల భూములను బీఎస్ఎఫ్‌కు మమత అప్పగించనే లేదని అన్నారు. తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 45 రోజుల్లోనే సరిహద్దుల్లో కంచె వేసి చొరబాట్ల నుంచి పూర్తి భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు.

# జగన్ హయాంలో నల్లచట్టం తెచ్చారు : సీఎం చంద్రబాబు



**చిత్తూరు, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని ధ్వజమెత్తారు. 'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవ ర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. రాళ్లపై బొమ్మలు వేసుకు న్నారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నాం..**

దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

**మహిళలకు రిజర్వేషన్లు..**

33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించుకుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# చదువే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు






**గన్నవరం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు తమ చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా యార్లగడ్డ హాజరయ్యారు. చదువులో ప్రతిభ కనబరిచిన వారికి, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' స్వయంగా పరిశీలించి భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా విద్యార్థులందరూ సమానమే అని చాటి చెప్పడమే స్కూల్ యూనిఫాం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యమని, దీన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమలు చేస్తున్నందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నేటికీ దేశంలోని ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల నుంచే వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఐటీ రంగం వృద్ధి చెందడం వల్ల మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తున్నారని, దీనివల్ల సమాజంలో వరకట్న వేధింపులు తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ప్రస్తుతం వైద్య రంగంలో కూడా 70-80 శాతం మంది మహిళలే ఉంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో గౌరవం పెరగాలంటే చదువు తప్ప మరే ఇతర అడ్డదారులు లేవని, సత్య నాదెళ్ల వంటి వారు కేవలం చదువు ద్వారానే ఆ స్థాయికి చేరుకున్నారని ఉదాహరణగా చెప్పారు. విప్రో, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నప్పటికీ, విండోస్ వంటి కొత్త ఆవిష్కరణల్లో మనం ఇంకా వెనుకబడి ఉన్నామని, పరిశోధనలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. యువతను ప్రోత్సహించే దిశగా స్టార్టప్స్‌కు ప్రోత్సాహం అందిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటిపై.. జగన్ వెంటనే చర్యలు తీసుకోవాలి : వర్ల రామయ్య




**అమరావతి, (రాజధాని వార్తలు):** వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ.. రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా? అంటూ ప్రశ్నలు సంధించారు. అంబటి రాంబాబు వ్యవహారం హద్దులు దాటిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుపై అంబటి ఉపయోగించిన భాష.. సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, అతడికి సంస్కారం లేదనడానికి ఇది నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు ఇప్పటికే అంబటి ప్రవర్తన గురించి తెలుసని.. కానీ ఇంత అప్రాచ్యుడని రాష్ట్ర ప్రజలకు తెలియదన్నారు. చంద్రబాబులాంటి నాయకుడిపై అశ్లీల పదజాలం ప్రయోగించినా.. ఆయన స్థాయిని ఏమాత్రం తగ్గించలేరని వర్ల రామయ్య అన్నారు. అంబటి వాడిన భాషను అతని కుటుంబ సభ్యులు సమర్థిస్తారా? లేక ఛీ కొడతారా? అనే ప్రశ్నను ప్రజల ముందుంచారు. ఇలాంటి వ్యక్తిని భరిస్తున్న కుటుంబ సభ్యుల సహనాన్ని అభినందించాల్సిందేనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో జగన్ శ్రీమతిపై నోరు జారిన టీడీపీ నేతపై వెంటనే కేసులు పెట్టి అరెస్ట్ చేసిన సందర్భాలను గుర్తు చేసిన వర్ల రామయ్య.. ఇప్పుడు అంబటి రాంబాబు విషయంలో జగన్ ఏం చర్యలు తీసుకుంటారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ అధ్యక్షుడిగా జగన్ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే.. అంబటి వ్యాఖ్యలను జగన్ సమర్థించినట్లు భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. టీడీపీ వర్గాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే వైసీపీ ప్రయత్నాలు సాగవని వర్ల రామయ్య స్పష్టం చేశారు. అంబటి ప్రవర్తనకు ప్రజలు గత ఎన్నికల్లోనే తగిన బుద్ధి చెప్పారని, అయినా అతని తీరు మారకపోవడం సిగ్గుచేటన్నారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసులు ఎలాంటి రాజీ పడకూడదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# ఆర్టీసి యం.డి ద్వారకా తిరుమలరావుకి ఘనంగా వీడ్కోలు పలికిన ఆర్టీసి ఇ.యు నాయకులు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏపియస్ ఆర్టీసి విసి & యం.డిగా నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు పాటు విశేష సేవలు అందించి రాష్ట్రములోని 129 డిపోలు, నాలుగు వర్కుషాప్‌లు సందర్శించి క్రింది స్థాయి ఉద్యోగులతో మమేకం అయి ఉద్యోగుల సమస్యల పరిష్కరించడానికి పెద్దపీట వేస్తూ పిటిడి (ఆర్టీసి) ఉద్యోగులలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ఆర్టీసిని ముందుకు నడిపించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ప్రవేశ పెట్టిన స్త్రీ-శక్తి పథకము విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించి సంస్థకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావడానికి కృషి చేసి శనివారం భాధ్యతల నుండి ఉద్యోగ విరమణ చేయుచున్న గౌరవ సి.హెచ్. ద్వారకా తిరుమలరావుని విజయవాడలోని ఆర్టీసీ హౌస్ నందు ఏపి పిటీడి ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, డిప్యూటీ జెనరల్ సెక్రటరీ యం.డి ప్రసాద్, వీరితో పాటు ఇ.యు రాష్ట్ర, జోన్, జిల్లా నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం : మంత్రి నారాయణ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా అభివృద్ధికి మరో అడుగు పడింది. నెల్లూరులో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. నగరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# చిరు వ్యాపారులకు విపిఆర్ దాతృత్వంలో తోపుడు బండ్లు పంపిణీ

## - 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు అందజేత - ఎంపీ వేమిరెడ్డి సహకారంతో పేదల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**కోవూరు, (రాజధాని వార్తలు):** నిరుపేదల, జీవనోపాధి అభ్యున్నతి కోసం విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు అన్నారు. శుక్రవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ నివాసంలో తోపుడు బండ్లు అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో నిరుపేదలు, కాళ్లమీద వారు నిలబడాలన్న లక్ష్యంతో తోపుడు బండ్లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు చిరు వ్యాపారులు అద్దెకు బండ్లు తీసుకునేవారని, ఇక నుంచి వారికి అద్దె బాధలు తగ్గుతాయన్నారు. నిరుపేదల స్వయం ఉపాధికి ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే దివ్యాంగుల కోసం 1100 ట్రై సైకిళ్లు అందజేశామని, విపిఆర్ నేత్ర ద్వారా ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు 18 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి 10 వేల మందికి అద్దాలు అందించామన్నారు. త్వరలోనే కోవూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి విపిఆర్ నేత్ర సేవలు అందిస్తామన్నారు. జిల్లాలో 198 విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని వివరించారు. తోపుడు బండ్లను చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉపయో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి టీడీపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనంపై జనార్ధనుడు - ఘనంగా గ్రామోత్సవం

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి శేష వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. జనార్ధన స్వామి వార్షిక కళ్యాణ్ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు స్వామి అమ్మవార్లకు ఉదయం విశేషార్చనలు, నిత్యాపాసన, బలిహరణ, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, అంగర రంగాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు శాస్త్రోతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రి స్వామి వారు శేష వాహనంపై డోలు సన్నాయి మేళతాళాలతో స్వామివారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. జనార్ధన స్వామి మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో స్వామివారి భక్తి గీతాలు ఆలపిస్తూ అలాగే భక్తి గీతాలు లైబద్ధంగా కోలాటాలు చేస్తూ గ్రామోత్సవం సాగింది. శేష వాహనంపై ఊరేగుతున్న జనార్ధన స్వామిని భక్తులు హారతులతో స్వాగతం పలికి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఉద్యోగులకు ప్రకటించిన హామీలను వెంటనే నెరవేర్చాలి : ఎస్.టి.యు అధ్యక్షులు సలాది శ్రీనివాస్




**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్ల కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రమైన ఆలమూరులో ఎస్ టి యు అధ్యక్షులు సలాది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు అప్పటి ప్రతిపక్షం ఇచ్చిన హామీలను అమలు చేసి, వెంటనే పి.ఆర్.సి కమిటీని నియమించి, 30% ఐ.ఆర్. ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డి.ఏలను వెంటనే అమలు చేయాలని, సిపియస్ పెన్షన్ స్కీం పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన పిలుపుమేరకు ఆలమూరు మండల శాఖ ఆధ్వర్యంలో, తహసిల్దార్ ఆఫీస్ వద్ద, మండల ప్రజా పరిషత్ వద్ద ధర్నా నిర్వహించి, ఈ సమస్యలను ప్రభుత్వానికి నివేదించవలసిందిగా తెలుపుతూ తాహసిల్దార్ వారికి, ఎంపీడీవో వారికి మెమోరాండం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, ఆర్థిక కార్యదర్శి యం. దాస్, అసోసియేట్ అధ్యక్షులు పట్టా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పి.శ్రావణి, మహిళా కార్యదర్శి టి.బాల ఉమామహేశ్వరి, జిల్లా మహిళా కార్యదర్శి కే సుజాత, జిల్లా కార్యదర్శి ఉడత వెంకటేశ్వరరావు, విద్యా భవన్ కన్వీనర్ కే ఎస్ ఎన్ మూర్తి, సీనియర్ నాయకులు కె.మల్లిక్, సింహాద్రి శ్రీనివాసరావు, ఇ.చంటిబాబు, బి.గంగరాజు, ఎం.వీర్రాజు, పి. ప్రకాష్, చింతాకుల శ్రీనివాస్, బి.తనూజ, పి సతీష్ కుమార్, మాదే రమణ ప్రసాద్, బి.విజయలక్ష్మి, పి.విజయలక్ష్మి కుమారి, సిహెచ్ నాగమల్లీశ్వరి, అడపా మాచర్రావ్, కొల్లూరు సూర్యనారాయణ, ఎన్.చంద్ర రావు, ఎం రాజగోపాల్, జె.ఏసు రాజు, జివిస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశు సంవర్ధక శాఖ ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్ తెలిపారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో శుక్రవారం దివిలి వెటర్నరీ డాక్టర్ మస్తాన్ బీ ఆధ్వర్యంలో ఎడిఎ పి.ఎన్.వి.ఎస్.రామస్వామి అధ్యక్షతన పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ జెడి డా. కృష్ణమూర్తి డిడీలు డా. కాంతారావు, డా. అంబేద్కర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 160 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డా. ప్రసాద్, డా. రాజేష్, డా. కాత్యాయని, పాడి రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 78వ వర్ధంతి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గారి 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి గాంధీ పటానికి నూలు మాలను వేసి శ్రద్ధాంజలి ఘటించడమైనది. గాంధీకి ఇష్టమైన ఆహారం వేరుశెనగ పప్పు బెల్లం పంచడమైనది. వాకర్స్ గాంధీని ఒక స్ఫూర్తిగా స్వాతంత్ర ఉద్యమంలో ఎక్కువగా నడిచేవారు. ఆయన పేరు మీద మహాత్మా గాంధీ ఫెలో అని ఒక అవార్డు ఇస్తుంటాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గాంధీ చేసినటువంటి సేవలు స్వాతంత్ర ఉద్యమంలో ఆయన నడిచిన అహింసా మార్గం గురించి వివరించిరి కార్యదర్శి శానంపూడి సుబ్బారాయుడు కోశాధికారి సితారి రత్నయ్య గౌరవాధ్యక్షులు బిరదవోలు రామ్మోహన్ రెడ్డి 203 గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# గ్రూప్ - 2 ఫలితాల్లో ఏపిపిఎస్సిలో ఉద్యోగానికి ఎంపికైన కొత్తపేట యువకుడు



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట రెడ్డప్పవారి పేటకు చెందిన పోతుల అంబేద్కర్ మొదటి ప్రయత్నంలోనే ఏపిపిఎస్సిలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఈ యువకుడు 10వ తరగతి వరకు రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థలో చదివి, ఇంటర్మీడియట్ కాకినాడలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపిసి పూర్తి చేశాడు. తర్వాత, 2023 లో భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేశాడు. తలిదండ్రులు ఇద్దరు కుమారుడిని ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలని కోరిక ఉండేది. తల్లితండ్రుల కోరిక మేరకు 2023వ సంవత్సరం నుండి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ గ్రూప్ 2లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. చిన్న వయసులోనే గ్రూప్-2 ఆఫీసర్‌గా సెలెక్ట్ కావడంతో పలువుర్లు అంబేద్కర్‌ను అభినందిస్తున్నారు. తల్లితండ్రులు మధుకర్, ఉదయశ్రీ కష్టంతోనే ఈ ఉద్యోగం సాధించానని రానున్న రోజుల్లో మరొక మంచి ఉద్యోగం సాధిస్తానని అంబేద్కర్ తెలిపారు. ఈ పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో తల్లితండ్రుల సహకారంతో పాటు, స్నేహితులు, బంధువులు కూడా ప్రోత్సహించేవారని అంబేద్కర్ తెలిపారు.

# దివిలి కిల్స్‌లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ కోర్స్‌లలో శిక్షణ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం, దివితి కిల్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు ఐబిఎం డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంపై ఎపిఎన్ఎస్ డిసి ఎడ్యునెట్ ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా శిక్షణ పొందాలని సూచించారు కళాశాల ప్రిన్సిపల్ డా.గిరిధన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎమర్జింగ్ కోలపై అవగాహన, శిక్షణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎం.అశ్విన్ కుమార్ ట్రైనర్ 180 మంది విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్, డేటా సైన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఛైర్మన్ శ్రీనివాసరావు విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.




# పేదల పని హక్కును కాల రాసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** పేదల పని హక్కును కాల రాసే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీ 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గూడూరు రాజా వీధిలో జాతి మహాత్మా గాంధీజీ పూలమాలలు వేసి సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామీణ పేదలమైన మనకు "పని" హక్కును కల్పించిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తామని గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పీ.ఎం నాయకులు టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమ ణయ్య, పామంజి మణి, ధారా కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, ఎస్.డి.రఫీ ఎస్.కే.జిలాని, గండికోట మధు, వెంకటరమణ, జి. శివయ్య కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, గుర్రం రమణయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విభేదాలు వీడి ఐకమత్యంగా ఉండండి

**- టిడిపి విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వాళ్ళని ఆదరించండి - గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల పేదలకు ఇంటి పట్టాలు మంజూరులో జాప్యం - ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి - కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకే ముదివర్తిపాలెం కాజ్ వే మరియు నెల్లూరు మైపాడు రోడ్ల నిర్మాణాలలో పురోగతి - ఇందుకూరుపేట టిడిపి కార్యాలయం టీడీపి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**ఇందుకూరు పేట, (రాజధాని వార్తలు):** ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వ కుండా పార్టీలో అందరూ ఐక్యంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు చేసిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలు ను కోరారు ఇందుకూరుపేట మండలం టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావే శానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి పలువురు నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివరించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిస్పందిస్తూ టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ జెండా జెండా మోసిన కార్యకర్తల సేవలకు సముచిత గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ విధానాలు మరియు చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కొత్తగా పార్టీలోకి చేరిన వారిని పాత నాయకులు ఆదరించాలని కోరారు. కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం అవసరమని ఆమె నాయకులకు సూచించారు. ఏవైనా చిన్నపాటి మనస్పర్థలు ఉంటే కూర్చుని పరిష్కరించుకోవాలని నాయకుల మధ్య విభేదాలు అభివృద్ధికి ఆటంకాలు అవుతాయని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆలోచన నిర్ణయాలు అస్తవ్యస్త విధానాల కారణంగా పేదలకు ఇంటి పట్టాల మంజూరులో జాప్యం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి కమిటీ సమస్యలు నిర్వహించి స్థానిక సమస్యలు గుర్తించి మండల స్థాయి నాయకులకు తెలపాలని అక్కడ పరిష్కారం కార్యపక్షంలో తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల స్థాయిలో నాయకుల మధ్య ఉన్న సయోధ్య గ్రామస్థాయిలో ఎందుకు లేదని అపోహలు వేడి అందరూ ఐకమత్యంగా ఉండాలని నాయకులకు అనే హితోపదేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నాయకులకు అధికారులు సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముదువర్తి పాలెం కాజ్ వే, నెల్లూరు మైపాడు రోడ్ల నిర్మాణంలో సాధించిన పురోగతిని ఆమె సమావేశంలో ప్రస్తావించారు. పెన్నా నది పొర్లు కట్టల నిర్మాణాలకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని ఆ దిశగా తాను చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు. ఇందుకూరుపేట మండలంలోని ప్రతి గ్రామంలో 10 నుంచి 20 లక్షల విలువ చేసే కొద్ది పనులు చేశామని దశల వారీగా రోడ్లు, డ్రైన్లు నిర్మించి గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమరేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు పి ఎల్ రావు, కోడూరు కమలాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు మారుబోయిన జనార్ధన్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు చంద్ర రెడ్డి తెలుగుదేశం పార్టీ యూనిట్, క్లస్టర్, మరియు బూత్ కమిటీకన్వీనర్లుఉన్నారు

# వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2026 ను అట్టహాసంగా ప్రారంభించిన జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2026ను పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు, శాంతికి చిహ్నంగా, శుభసూచికంగా పావురాలను గాల్లోకి వదిలి, త్రివర్ణ పతాకానికి ప్రతీకగా బెలూన్‌లను ఆకాశంలోకి వదిలి, అనంతరం స్పోర్ట్స్ టార్చ్‌ను వెలిగించి మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనే 5 సబ్ డివిజన్లు, ఏఆర్, హోం గార్డ్స్ మరియు జిల్లా పోలీస్ కార్యాలయంకు చెందిన అధికారులు, సిబ్బందిచే జిల్లా యస్.పి. గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో న్యాయమైన పోటీ, క్రీడా స్ఫూర్తి, శాసనం పాటించాలనే అంశాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు. పోలీస్ ఉద్యోగానికి ఫిట్‌నెస్, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ప్రాణం లాంటివి; క్రీడలే వాటికి పునాది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించేందుకు, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, సంతోషం, ఉత్సాహం పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తితో ఆడడమే ముఖ్యమని స్పష్టం చేశారు. జయాపజయాలు అనేవి అనుకూల-ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉంటాయని, కానీ చివరి వరకు పోరాడే క్రీడా స్ఫూర్తి మనలో ఉండాలి. క్రీడలు ఒక ఆటవిడుపుగా, ఆనందంగా ఉండాలని, సోదరభావంతో, ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని పిలుపు. పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2026 ను ఈ రోజు ఘనంగా ప్రారంభించడం, అందరూ ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఇదే క్రీడా స్ఫూర్తితో అందరూ రెట్టింపు ఉత్సాహంతో పోటీల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 4×100 మీటర్ల రిలే, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, కబడ్డీ, బ్యాడ్మింటన్, టెన్నిస్, టెన్నికాయిట్, క్యారమ్స్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి. తో పాటు అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, జిల్లాలోని అందరు డి.యస్.పి., సి.ఐ.లు, యస్.ఐ.లు, ఆర్ఐలు, DPO, HG అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు విపిఆర్ విద్య పాఠశాల

**- వైభవంగా పాఠశాల 10వ వార్షికోత్సవం - విపిఆర్ ఆర్ విద్య అంటే మాకు ఎంతో ప్రాణం - ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి మంచి పేరు తేవాలి - నైతిక విలువలతో జీవితాలను దిద్దుకోవాలి - చదువుతోపాటు ఇతర అంశాలపై కూడా పట్టు సాధించాలి - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**





**కోవూరు, (రాజధాని వార్తలు):** క్రమశిక్షణకు మారుపేరుగా విపిఆర్ విద్య పాఠశాల నిలుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, ఫౌండేషన్ ఛైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కనుపర్తిపాడులోఉన్న విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికో త్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యా ర్థులకు విపిఆర్ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.
ఇక్కడ ఉన్న విద్యార్థులు బాగా చదువు కొని జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని చెప్పారు. చదవ డంతోపాటు లోకజ్ఞానం అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరిని చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడికి వస్తే ఒక రకమైన పాజిటివ్ వైబ్రేషన్స్ ఉంటాయని ఆయన చెప్పారు. విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ విపిఆర్ విద్య అంటే తమకు ఎంతో ప్రాణమని, దేవాలయంతో సమానం అన్నారు. ఇక్కడ చదివిన ఎంతోమంది మంచి స్థానాల్లో ఉండడం తమకు గర్వకారణం అన్నారు. ఇక్కడ చదివే పిల్లలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రిషి వ్యాలీ స్కూల్లో చదివి గొప్ప స్థాయిలో ఉన్నారని, ఇక్కడున్న పిల్లలు కూడా క్రమశిక్షణ అల వర్చుకొని మంచి స్థాయికి రావాలన్నారు. పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల ఎదగాలని నైతిక విలువలతో కూడిన జీవితాన్ని అందుకోవాలని అన్నారు.
పిల్లల చదువులపై తల్లిదం డ్రులు ప్రత్యేక దృష్టిసారి ఇస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరి రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపిన వంశీ ధర్ రెడ్డి



**కోవూరు/ కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంకు విచ్చేసిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి యల్లాయ పాలెం పి ఏసిఎస్ అధ్యక్షులు ఏకొల్లు వంశీదర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కోవూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి మరియు యల్లాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ ఏకొల్లు వంశీధర్ రెడ్డి ప్రశాంతమ్మకి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించారు.

# హెల్మెట్ తప్పనిసరి పై అవగాహనా ర్యాలీ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె ప్రసాద్, ఎస్సై వి మౌనికలు అన్నారు. పెద్దాపురం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి పట్టణంలో హెల్మెట్ వినియోగం వలన ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించడం వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవా లన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్స్, ఓనర్స్ పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సివిల్ సర్వీసుల్లో అగ్నిపరీక్షలు

జీవితంలో ఎప్పుడూ రెండు దార్లు మన ముందుంటాయి. ఒకటి విశాలమైనది - సులభంగా వెళ్లగలిగినదే కానీ వినాశనం వైపు నడిపిస్తుంది. రెండవది ఇరుకైన దారి - వెళ్లడం కష్టమే అయినా జీవితాన్ని గౌరవప్రదంగా, ప్రశాంతంగా సాగించే అవకాశాన్నిస్తుంది. నేను పదవీ విరమణ చేసి పదిహేనేళ్ళు అయ్యింది. ఈ కాలంలో నాకు బాగా సంతృప్తినిచ్చిన పని? సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయిన మార్గదర్శనం చేయడం. ఆ ప్రయత్నాల్లో భాగంగా నేను వాళ్లకు ప్రధానంగా చేసే సూచన - నిజాయితీ, నైతిక ప్రవర్తనల గురించే. ఆకర్షణీయమైన జీతభత్యాలు, సమాజంలో హోదా, గుర్తింపులు మాత్రమే కాదు, మరే ఇతర వృత్తిలో లేని విధంగా ఒక మంచి పని చేసే అవకాశం, అధికారం సివిల్ సర్వీసు ఉద్యోగికి ఎప్పుడూ చేతిలో ఉంటాయి. అఖిల భారత సర్వీసు ప్రాముఖ్యాన్ని మన రాజ్యాంగం మాత్రమే ప్రస్తావించింది. ప్రపంచంలో మరే దేశ రాజ్యాంగంలో కనపడని ప్రత్యేకత ఇది. ఇంత తిరుగులేని ఆకర్షణ, దానికి తోడు పూర్తి భద్రత మీకు అండగా ఉన్నప్పుడు... ఇక భయమెందుకు- ప్రలోభాల కోసం కక్కుర్తి ఎందుకు? అని అడుగుతుంటా ఆ యువతీయువకులను, కాబోయే సివిల్ సర్వీస్ అధికారులని. రాజకీయాలు, అకౌంటెన్సీ, న్యాయ వ్యవహారాలు, వైద్యం, వ్యాపారం, పరిశ్రమలు, వైజ్ఞానిక రంగం... సివిల్స్ మాత్రమే కాదు... ఏ రంగంలో అయినా ఈ రెండు అడ్డంకులూ అనుక్షణం అగ్నిపరీక్షలు పెడుతూనే ఉంటాయి. ఈ సవాళ్లను అధిగమించే సామర్థ్యం మీరు ప్రదర్శిస్తే... అది మీ వృత్తి జీవితాన్ని ఫలప్రదం చేయడంతో పాటూ సమాజంలో మీకో ఉన్నత స్థానం కల్పిస్తుంది, అని వాళ్లకి చెబుతూ ఉంటాను. మన దేశం చేసుకున్న అదృష్టం ఏమిటంటే... ప్రతి రంగంలోనూ ఎక్కువ మంది బాగా కష్టపడతారు. నీతి, నిజాయితీతో మెలగుతుంటారు. దేశం పట్ల, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో పనిచేసే వాళ్లయి ఉంటారు. అదృష్టవశాత్తూ నేను కూడా ఈ కోవకు చెందిన వాడిగానే భావించుకుంటా. ప్రలోభాలు, ఒత్తిడులు నా ఉద్యోగ జీవితంలో ఎన్నోసార్లు నాకు అగ్నిపరీక్ష పెట్టాయి. రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీ జైల్‌సింగ్ గుండె ఆపరేషన్ కారణంగా 45 రోజులు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అప్పుడు ఉప రాష్ట్రపతిగా ఉన్న హిదాయతుల్లాని ఆయన స్థానంలో పనిచేయమన్నారు. అంటే రాష్ట్రపతి హోదాలో.. అని హిదాయతుల్లా గారి భావన. (గతంలో ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. రాష్ట్రపతి పదవికి వి.వి.గిరి రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. అప్పుడు హిదాయతుల్లాను తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించమన్నారు. తాత్కాలిక రాష్ట్రపతి.. అన్న పదవి రాజ్యాంగంలో ఉండదు అని చెప్పి... రాష్ట్రపతి హోదాలోనే ఆ విధులు నిర్వర్తించారు. దాంతో ఇది కూడా అలాగే అని ఆయన అభిప్రాయపడి ఉండవచ్చు.) అప్పుడు ఆయనకు సెక్రటరీగా ఉన్న నేను దానితో విభేదించాను. గతంలో లాగా ఇప్పుడా పదవి ఖాళీ కాలేదు, కాబట్టి జైల్ సింగ్ తిరిగొచ్చేదాకానే కాబట్టి.. 'రాష్ట్రపతి విధులు నిర్వర్తించే ఉపరాష్ట్రపతి' గానే మీరుంటారు... అని స్పష్టం చేసాను. దానికి ఆయన వెటకారంగా "అంటే నేను వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డిస్చార్జింగ్ ది డ్యూటీస్ ఆఫ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా... అని రబ్బరు స్టాంపు తయారు చేయించుకుని సంతకాలు పెట్టాలా?" అని అడిగారు. అప్పుడు నేను- "జైల్ సింగ్ పదవిలో ఉన్నప్పుడే మీరు కూడా రాష్ట్రపతి హోదాలో ఉండడం.. అంటే ఇద్దరు రాష్ట్రపతులు ఉన్నట్లు కదా.. దానికి రాజ్యాంగం ఒప్పుకోదు కదా!" అని చెప్పి వచ్చేసాను. అప్పుడు లా సెక్రటరీగా ఉన్న పేరిశాస్త్రిని ఉపరాష్ట్రపతి సంప్రదిస్తే.. "ఈ విషయంలో ఈ అధికారి తెలిపిందే కరెక్ట్" అని చెప్పారు. హిదాయతుల్లాకు నా సలహా రుచించక పోవచ్చు, ఆయన నొచ్చుకుని కూడా ఉండవచ్చు. కానీ ఆయనంటే నాకు అపారమైన గౌరవం. ఆయన పండితుడు, పెద్దమనిషి, నిజాయితీపరుడు... అయినా మేం రూల్స్‌కు బందీలం కదా! రేపు చరిత్రకారులు హిదాయతుల్లా వంటి వారిని నిందించకుండా కాపాడవలసిన గురుతర బాధ్యత మామీదే ఉంటుంది కదా! ఒకసారి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలిపిస్తే కేంద్ర సర్వీసులో ఉన్న నేను రాష్ట్రానికి తిరిగివచ్చి ప్రధాన కార్యదర్శిగా పదవిని చేపట్టిన మొదటి వారంలోనే.. ఒక చిన్న విషయంపై ఆయనతో ముఖాముఖి తలపడాల్సి వచ్చింది. అలవాటు ప్రకారం ఆయన చాలా విసుగ్గా "మీ హనీమూన్ (పదవి తాలూకు కొత్తదనం) ముగిసింది. ఇక పనిమీద శ్రద్ధపెడితే మంచిది. ఇక్కడ ప్రతిదీ తలాతోక లేకుండా గందరగోళంగా ఉంది" అనడంతో అవాక్కయ్యా. ఆత్మాభిమానం దెబ్బతినడంతో రోషాన్ని నిగ్రహించుకుంటూ "నేనెప్పుడూ చీఫ్ సెక్రటరీ పదవి కావాలని తాపత్రయపడలేదు" అన్నాను. ఆయన ఏడేళ్ల పదవీకాలంతో పోలిస్తే నేను అక్కడికి వెళ్లి వారం రోజులు కూడా కాలేదు. అప్పటివరకూ నేనెప్పుడు మా అమ్మానాన్నలతో కానీ, టీచర్ల దగ్గర కూడా ఇలా మాటలు పడలేదు. "ఇప్పటికి నా సర్వీసు 35 ఏళ్ళు పూర్తయింది. మహా అయితే మరో రెండేళ్ళు మిగిలి ఉందేమో. దాన్ని కూడా వదులుకుని హాయిగా... గడచిన సర్వీసుకాలపు జ్ఞాపకాలతో రిటైరయిపోతా. ఇప్పటికిప్పుడే నా రాజీనామా ఇచ్చేస్తా" అని చాలా ప్రశాంతంగానే అయినా విస్పష్టంగా చెప్పి బయటకు వచ్చేశా. ఆయన నొచ్చుకున్నట్లున్నారు. వెంటనే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్వీ ప్రసాద్‌ను నా వెనకే పంపారు. ఒకవేళ మిమ్మల్ని మనస్తాపానికి గురి చేసి ఉంటే సారీ. వాటిని పట్టించుకోకండి. మీ పని మీరు చేసుకోండి. నా సపోర్టు మీకు ఎంతగా ఉంటుందో మీరే చూస్తారు" అన్నారు. అప్పటికి నేను కూడా చల్లబడ్డా.. అంతకుముందు తొందరపడి నేనలా అతిగా ప్రవర్తించినందుకు నొచ్చుకున్నా. మేం షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నాం. దాని తరువాతే ప్రధాన కార్యదర్శిగా నా అసలు విధి నిర్వహణ మొదలయింది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

**- సమాజ ప్రగతిలో జర్నలిస్టులదే కీలక పాత్ర - ఫెడరేషన్ సభ్యత్వ నమోదు భారీగా స్పందన - మూడో తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేంద్ర, రాష్ట్ర పథకాలను ప్రజలకు సకాలంలో చేరువ చేయడంతో పాటు సమాజ ప్రగతిలో కూడా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి (ఎన్ఎజె) గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావులు అన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోంలో శుక్రవారం మూడో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జర్నలిస్టులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి సమాజం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అటువంటి జర్నలిస్టుల సమస్యలను కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వీరు కోరారు. చాలా కాలం నుంచి ఈ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి తాము చేసిన దరఖాస్తులు బుట్ట దాకలు అవుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఈసారి ఇళ్ల స్థలాలు కేటాయించి జర్నలిస్టులకు న్యాయం చేయాల్సిందేనన్నారు. అక్రిడేషన్‌ల సమస్య వీలైనంత వరకు పరిష్కారం కానుందన్నారు. జర్నలిస్టులు ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించిందని, ఫిబ్రవరి మూడో తేదీ వరకు సభ్యత్వ నమోదు రెన్యువల్స్ కార్యక్రమం కొనసాగు తుందన్నారు.
కావున వర్కింగ్ జర్నలిస్టులు సభ్యత్వం పొందాల్సిందిగా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, సంయుక్త కార్యదర్శి దేవత్రినాథ్, స్మాల్ మీడియా పేపర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సత్యం, అహింస మార్గాలతోనే భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి తెచ్చి పెట్టిన మహోన్నత వ్యక్తి జాతిపిత, బాపూజి మహాత్మాగాంధీ అని నగర మేయర్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కార్పొరే టర్లు సారిపిల్లి గోవిందు, ఉరుకూటి నారాయణరావు, రెయ్యి వెంకటరమణ, జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీ.ఎం. సత్యవేణి, డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, పి.నల్లనయ్య, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ తదితరులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూలమాలలతో నివాళులర్పించడం జరిగిందన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో చురుకైన పాత్రను పోషించి సత్యం,



అహింస మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహోన్నత వ్యక్తి జాతిపిత బాపూజి మహాత్మాగాంధీ అని కొనియాడారు. గాంధీ నమ్మిన సిద్ధాంతాలు సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, మురికివాడల పరిశుభ్రం తదితర వంటివి చేసేవారని తెలిపారు. ఇటువంటి మహాపురుషులని ఎల్లప్పుడు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు.

# వైభవంగా ముగిసిన కరప శ్రీ కోదండ రామాలయం 7వ సప్తాహ మహోత్సవం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, కొత్తపేట రామాలయం వద్ద గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న 7వ సప్తాహం మహోత్సవం భీష్మ ఏకాదశి సందర్భంగా వైభవంగా ముగిశాయి. ఈ మహోత్సవం మాఘసద్ధ పంచమి జనవరి 23వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు ప్రారం భమై ఏడవ రోజైన జనవరి 30వ తేదీ శుక్రవారం వేద పండితులు కొక్కిరిగడ్డ మణికంఠ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, కుంకుమార్చన, మండపారాధన హోమం, శాంతి పూర్ణహౌతి హోమం నిర్వహిం చడం ద్వారా ముగిశాయి. ఈ సప్తాహంలో శ్రీ విఘ్నేశ్వర భజన బృందం, గొల్లకోటి ఏడుకొండల శిష్య బృందం, శ్రీ దుర్గా వెంకటేశ్వర భజన బృందం, కాండ్రేగుల బుజ్జి మహిళ భజన బృందాలతో సహా మొత్తం ఏడు రోజులపాటు భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడు సప్తహాలు ముగింపు కార్యక్రమంగా ఆదివారం భారీ అన్న వితరణ నిర్వహించి, భక్తులకు ప్రసాదంగా పంపిణీ జరుగుతుందని సప్తాహ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు కరప కొత్తపేట కోదండ రామాలయం సప్తాహ కమిటీకి ప్రజలు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# గాంధీజీ కలలు కన్న స్వాతంత్ర్యం ఇదేనా ?

**- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సూటి ప్రశ్న**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** స్వర్గీయ మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జీవీఎం సీ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వాతంత్రం ఇదేనా అని కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు? బ్రిటిష్‌లాంటి కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు చేతిలో దేశ భవిష్యత్తు, నిజంగా గాంధీ బతికుంటే అల్లూరి, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ కరెక్ట్ అని అనేవారు. నాడు స్వాతంత్ర్యానంతర భారతదేశంలో మహాత్మా గాంధీ " గ్రామ స్వరాజ్యం " (గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉండటం), అహింసాత్మక సమాజం, అంటరానితన నిర్మూలన మరియు మత సామరస్యాన్ని కాంక్షించారు. రాజకీయ స్వాతంత్ర్యం కంటే, పేదరికం తగ్గించడం, మహిళా సాధికారత, ఖద్దరు ధారణ మరియు గ్రామ స్థాయిలో పరిపాలన జరగాలని ఆయన కోరుకున్నారు. గాంధీజీ కలల భారతం కేవలం రాజకీయం మాత్రమే కాదు, నైతిక మరియు సామాజిక విలువలతో కూడినదిగా ఉండాలని భావించారు. నేటికీ మనదేశంలో పేదరికం, అవినీతి, నిరుద్యోగులు, మహిళల భద్రత, రైతులు ఆత్మహత్యలు వంటివి ఎన్నో సమస్యలు



పెరిగిపోతున్నాయి. వీటిని అధిగమించడానికి మనమందరం కలిసి పోరాడాలని రామ్ పిలుపునిచ్చారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఎదురెదురైన శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, బీవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్‌లు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే కరచాలనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, కంఠంనేని కృష్ణ సందీప్, పెద్దాడ రమణ, ఎం.శ్యాంప్రసాద్, సన్ మూర్తి, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టకొండ ఉత్సవాల్లో వెలమ యువత సేవలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పుట్టకొండ విజయ దుర్గా పీఠం అమ్మ భవాని ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశ పర్వదినం పురస్కరించుకుని జరిగిన ఉత్సవాల్లో భక్తులకు భారీగా అన్నదానం చేపట్టారు. బ్రహ్మనాయుడు వెలమ యువతా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఆధపురేడి శ్రీనివాస్ (బ్రహ్మనాయుడు) ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మ భవానిని వల్లీ వెంకట్రావ్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోదండ రామ్, సోమనాయుడు, హైద్రాబాద్ సురేష్, శ్రీనివాస్, కె ప్రదీప్ దంగేటి శివ, దంగేటి వీరబాబు, దంగేటి రవి తదితరులు పాల్గొని సేవలనందించినట్టు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు చెప్పారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి**




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించింది. సామర్లకోట పట్టణంలోని రైల్వే గేట్ వద్ద వున్న గాంధీ విగ్రహనికి సీపీఎం నాయకులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీని ఆర్ఎస్ఎస్ వ్యక్తి గాడ్సే హత్య చేసిన రోజు ఈరోజేనని, అదే సంస్థకు చెందిన బిజెపి పార్టీ ఈరోజు అధికారంలో ఉండి ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు కూడా సహించలేకపోయిందని అన్నారు. అందుకే పేరు మార్చి చట్టం హోదా తొలగించి పథకంగా మార్చి భవిష్యత్తులో రద్దు చేసే ఆలోచనలో ఉందని చెప్పారు. 2005 గాంధీ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజులు పని కల్పించాలని కమ్యూనిస్టుల మద్దతుతో వున్నా యుపిఎ ప్రభుత్వం చట్టం చేసిందని చెప్పారు. ప్రజానీకానికి 200 రోజులు పని కల్పించాలని అడుగుతుంటే వున్నా చట్టాన్ని తొలగించి "వికసిత్ భారత్ జి రామ్ జి" పేరుతో పథకంగా మార్చివేశారని, భవిష్యత్తులో పూర్తిగా ఎత్తేయడానికి రూపకల్పన చేశారని ఆయన విమర్శిం చారు. 2005 చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, 200 రోజులు పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు బాలం శ్రీనివాస్, శాఖ కార్యదర్శి కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, యువరాజు, బాలం హరిబాబు, కరణం ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ అహింస, సత్యం మార్గాలే ఆదర్శం

**అమలాపురం, (రాజధాని వార్తలు):** జాతిపిత మహాత్మ గాంధీజీ భారత స్వాతంత్ర్య సమరంలో సత్యం, అహింస వంటి అస్త్రాలతో కీలక పాత్ర పోషించారని కలెక్టరేట్ పరిపాలనాధికారి కె కాశీ విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. అమలాపురం కలెక్టరేట్ నందు శుక్రవారం మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి దినోత్సవాన్ని అమరవీరుల దినంగా జరుపుకుంటూ, గాంధీజీ అహింసా మార్గం, సత్య సంకల్పాలను స్మరించుకోవడం అవసరమన్నారు. ఆయన ఆదర్శాలు మన జీవితాల్లో మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. గ్రామీణ స్వరాజ్యం, స్వదేశీ, సమానత్వం వంటి ఆశయాలను అమలు చేస్తూ కోనసీమ జిల్లా ప్రజలు గాంధీయ సిద్ధాంతాల ప్రకారం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. అహింస, సత్యం, త్యాగం అనే విలువలను జీవితాంతం ఆచ రించిన మహాత్మా గాంధీ భారత దేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికే మార్గదర్శి అన్నారు. ఆయన చూపిన శాంతి మార్గం నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తోందన్నారు. గాంధీజీ కన్న కలల భారతాన్ని నిర్మించేందుకు ఆయన సిద్ధాంతాలను మన జీవితాలలో ఆచరించటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ, సత్యం అహింస మార్గంలో నడవాలన్నారు. ఆయన వర్ధంతి స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ చేసిన కృషికి గాను ఆయన జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుందన్నారు. గాంధీ వర్ధంతి వేళ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులందరినీ స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం అహింస, సత్యాగ్రహం, స్వదేశీ, సర్వోదయం వంటి సూత్రాలతో నిండినదన్నారు. 'హే రామ్' అంటూ ప్రాణాలు విడిచిన ఆ మహానుభావుడి ఆదర్శాలు ఇప్పటికీ ప్రపంచానికి శాంతి, సమానత్వం మార్గాన్ని చూపుతున్నాయన్నారు. ఆయన మార్గమే దేశ భవిష్యత్తుకు శిరోధార్యంగా నిలుస్తోందన్నారు. ఆయన వ్యక్తిత్వం, విజయాలు ఎల్లప్పుడూ భారతీయులకు విధి మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కే హరిశేషు తదితరులు పాల్గొన్నారు.

# సామ్ కొత్త మూవీ.. బిజినెస్ స్టార్ట్ అయిందా?



స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ మా ఇంటి బంగారం అప్పుడే ముందే ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓ బేబీ తర్వాత దర్శకురాలు నందిని రెడ్డితో సమంత చేస్తున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన టీజర్‌తో ఆ హైప్ మరింత పెరిగింది. సమంత తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌పై, భర్త రాజ్ నిడిమోరుతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు యాక్షన్ టచ్ కలిపిన కథతో సినిమా రూపొందుతున్నట్లు టీజర్ చూస్తే స్పష్టమవుతోంది. గ్లింప్స్ ప్రారంభంలో 'ఎట్లాగో ఇక్కడివరకు వచ్చినాం కదా.. ఉండిపోదాం' అనే సమంత డైలాగ్‌తో స్టోరీకి ఎమోషనల్ టోన్ సెట్ చేశారు. అత్తగారింట్లో కలిసిపోవడానికి ప్రయత్నించే అమాయక కోడలిగా కనిపించిన సమంత, ఒక్కసారిగా యాక్షన్ అవతార్‌లో అదరగొట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చీరకట్టు, బొట్టు లుక్‌లో క్లాస్‌గా కనిపిస్తూనే, బస్‌లో ఫైట్ సీన్స్, ఇంట్లో యాక్షన్ ఎపిసోడ్స్ చేయడం ప్రేక్షకులను సర్ప్రైజ్ చేసింది. రెండు షేడ్స్‌లో సమంత కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. కథను రాజ్ నిడిమోరు, వసంత్ మరిగంటి అందించగా, సంగీతాన్ని సంతోష్ నారాయణన్ అందిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ క్రియేటర్ టీమ్ సపోర్ట్ ఉండటం కూడా సినిమాకు అదనపు బలం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే టీజర్‌కు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన రావడంతో సినిమా బిజినెస్ పై డిస్ట్రిబ్యూటర్ల దృష్టి పడింది. షూటింగ్ ఎంతవరకు పూర్తి అయిందో తెలియకపోయినా, ప్రీ రిలీజ్ బిజినెస్‌పై చర్చలు మొదలయ్యాయి. ప్రత్యేకంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు కోసం రీసెంట్‌గా చర్చలు మొదలైనట్లు సమాచారం. ఆ రెండు ఏరియాలు కలిపి హక్కులకు నిర్మాతలు రూ.5 కోట్లకు పైగా కోట్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది డిస్ట్రిబ్యూటర్లు చర్చలు కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఫైనల్ డీల్ త్వరలో క్లోజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే విధంగా ప్రముఖ నిర్మాత సురేష్ బాబు మార్కెటింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశముందనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. అదే జరిగితే సినిమా రేంజ్ మరింత పెరగడం ఖాయం అని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సమంత సినిమా, నందిని రెడ్డి దర్శకత్వం, ఫ్యామిలీ + యాక్షన్ కథ, టీజర్‌కు వచ్చిన రెస్పాన్స్.. ఇవన్నీ కలిసి మా ఇంటి బంగారంపై రిలీజ్‌కంటే ముందే మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇదే జోష్ కొనసాగితే బాక్సాఫీస్ దగ్గర కూడా సామ్ మరో హిట్ అందుకునే అవకాశం కనిపిస్తోంది.


# 15 నెలల ముందు రిలీజ్ డేట్.. జక్కన్న అసలు ప్లాన్ అదేనా?






దర్శకధీరుడు రాజమౌళి ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబుతో వారణాసి మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో అడ్వెంచర్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వివిధ షెడ్యూల్స్ ను పూర్తి చేసిన జక్కన్న.. ఇప్పుడు కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతా అనుకున్న విధంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం. అలా షూటింగ్‌తో బిజీగా గడుపుతున్న జక్కన్న.. రీసెంట్‌గా మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఇటీవల వారణాసిలో ఎలాంటి ప్రచారం లేకుండా కేవలం తేదీతో భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేసి ఆసక్తి రేపి.. ఆ తర్వాత స్పష్టత ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా 2027 ఏప్రిల్ 7న థియేటర్లలోకి రానుందని తెలిపారు. స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో ఆకాశం నుంచి అగ్ని గోళంలా దూసుకొచ్చే గ్రహశకలం భూమిని ఢీకొట్టడం, దాంతో సంభవించే అపోకలిప్టిక్ ఎక్స్ప్లోషన్‌ను చూపించిన మేకర్స్.. సినిమాపై అంచనాలు పెంచారు. అయితే ఏప్రిల్ 7న ఉగాది, గుడిపడ్వా పండుగలు, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, 15న శ్రీరామ నవమి, అదే సమయంలో తమిళ సంవత్సరాది కూడా ఉండటంతో లాంగ్ వీకెండ్ ఏర్పడనుంది. అందుకే ఆ డేట్‌ను రాజమౌళి ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అయితే విడుదలకు 15 నెలల ముందు ప్రకటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాజమౌళి ప్లాన్ ఏంటోనని డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే వారణాసి చిత్రాన్ని ప్రీమియం లార్జ్ స్కేల్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు మేకర్స్. థియేటర్లలో అత్యుత్తమ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ఐమ్యాక్స్ స్క్రీన్లకు అనుగుణంగా రూపొందిస్తున్నారు. అందుకే విదేశాల్లో ఎక్కువ ఐమ్యాక్స్ స్క్రీన్లు దక్కించుకోవడం టీమ్‌కు కీలకం కానుంది. కానీ వారణాసి టైంలోనే పలు హాలీవుడ్ పెద్ద సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. గాడ్జిల్లా × కాంగ్: సూపర్ నోవాతో పాటు డిస్నీ, యూనివర్సల్ బ్యానర్ల నుంచి భారీ టెంట్‌పోల్ మూవీస్ మార్చి చివరి వారం, ఏప్రిల్ మధ్యలో రానున్నాయి. దీంతో ఎఓంచీ స్క్రీన్లకు పోటీ తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఇది వారణాసి ఓవర్సీస్ స్క్రీన్ కౌంట్‌పై ప్రభావం చూపొచ్చని అంచనా. అందుకే దాదాపు 15 నెలల ముందుగానే రిలీజ్ డేట్ ప్రకటించి అన్ని మార్కెట్లలో సరైన విడుదలకు మార్గం సుగమం చేసుకున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఎంతైనా రాజమౌళి లెక్కే వేరు కదా.. ఏ విషయంలో అయినా సరైన ప్లాన్ తో ముందుకెళ్తారు. మొత్తానికి వారణాసిపై అంచనాలు రోజురోజుకు పెరుగుతుండగా.. ప్రపంచవ్యాప్తంగా భారీ ఓపెనింగ్స్ ఖాయం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి బాక్సాఫీస్ వద్ద వారణాసి మూవీ ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

# టాలీవుడ్ లో క్యాస్టింగ్ కౌచ్.. తమ్మారెడ్డి సంచలన వ్యాఖ్యలు



తెలుగు సినిమా పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి చేసిన కామెంట్స్, వాటికి గాయని చిన్మయి ఇచ్చిన రెస్పాన్స్, తాజాగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు కలిసి ఇండస్ట్రీలో పెద్ద దుమారం రేపుతున్నాయి. మహిళల భద్రత, అవకాశాల కోసం ఎదుర్కొనే ఒత్తిళ్లపై సోషల్ మీడియాలో ఫుల్‌గా చర్చ కొనసాగుతోంది. ఇటీవల మన శంకర వరప్రసాద్ గారు సినిమా సక్సెస్ మీట్‌లో మాట్లాడిన చిరంజీవి, సినిమా రంగాన్ని ఒక అద్దంతో పోల్చారు. మన ప్రవర్తన ఎలా ఉంటే అదే మనకు తిరిగి వస్తుందని అన్నారు. కష్టపడి పనిచేస్తూ ప్రొఫెషనల్‌గా ఉంటే ఇండస్ట్రీలో ఎవరికైనా అవకాశాలు వస్తాయని వ్యాఖ్యానించారు. సినీ రంగంలో ఎదగాలంటే నిబద్ధత, క్రమశిక్షణ అవసరమని ఆయన సూచించారు. అయితే ఆ వ్యాఖ్యలపై గాయని చిన్మయి స్పందించారు. ఇండస్ట్రీలో వాస్తవ పరిస్థితులు అంత సులభంగా లేవని ఆమె పేర్కొన్నారు. కమిట్మెంట్ అనే పదం చాలా సందర్భాల్లో వృత్తిపరమైన అర్థం కాకుండా లైంగిక ఒత్తిడిని సూచిస్తోందని ఆరోపించారు. మహిళలు రాజీ పడకపోతే అవకాశాలు రావని అనేక సంఘటనలు తాను చూశానని, విన్నానని సోషల్ మీడియాలో వెల్లడించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కూడా క్యాస్టింగ్ కౌచ్ పై స్పందించారు. ఓ వీడియో ద్వారా మాట్లాడిన ఆయన, ఇండస్ట్రీలో వేధింపులు లేవని ఎవరూ చెప్పలేరని స్పష్టం చేశారు. వంద శాతం ఇలాంటి ఘటనలు ఉన్నాయని, కానీ అందరూ అలాంటి వారే అనడం సరికాదని అన్నారు. ంశ్రీబనీ ఖీవజీట – ల్యాండ్ మార్క్ మూవీ.. టాలీవుడ్ కింగ్ 'టార్గెట్' అదేనా? ప్రతి వ్యవస్థ ఉన్నట్లుగానే సినిమా రంగంలో కూడా కొందరు మహిళలను వస్తువులా చూసే ధోరణి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏడాదికి దాదాపు 200 నుంచి 250 సినిమాలు నిర్మితమవుతున్నాయని, వాటిలో 30 నుంచి 40 సినిమాలు మాత్రమే ఇలాంటి తప్పుదోవలో తీస్తున్నారని తమ్మారెడ్డి పేర్కొన్నారు. కొంతమంది పెద్దలు లైంగిక వాంఛలు కోసం అవకాశాలను ఎరగా వేస్తున్నారనే ఆరోపణలను పూర్తిగా ఖండించలేమని చెప్పారు. క్యాస్టింగ్ కౌచ్ విషయంలో చిన్మయి చెప్పింది కొంతవరకు నిజమేనని అంగీకరించారు. ఇక గతంలో తెలుగు సినీ పరిశ్రమలో వేధింపులపై ప్రభుత్వం కమిటీ వేసి నివేదిక సిద్ధం చేసిందని, అయితే అది ఇంకా బయటకు ఎందుకు రాలేదనేది తెలియదని చెప్పారు. అది కూడా రెండు నివేదికలు ఉన్నాయని తెలిపారు. ఒకటి ప్రభుత్వం వేసిన కమిటీ, మరొకటి ఉమెన్ వింగ్ తయారు చేసిందని వెల్లడించారు. మొత్తానికి చిరంజీవి వ్యాఖ్యలు, చిన్మయి ఆరోపణలు, తమ్మారెడ్డి స్పందనతో క్యాస్టింగ్ కౌచ్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.

# ల్యాండ్ మార్క్ మూవీ.. టాలీవుడ్ కింగ్ 'టార్గెట్' అదేనా?



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున సోలో హీరోగా సిల్వర్ స్క్రీన్ పై కనిపించి చాలా కాలమే అయింది. రీసెంట్‌గా వచ్చిన కూలీ, కుబేర వంటి చిత్రాల్లో నెగెటివ్ షేడ్స్ లేదా సైడ్ క్యారెక్టర్స్‌కే పరిమితమైన నాగ్ నుంచి ఓ సాలిడ్ కమర్షియల్ మూవీ రావాలని అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ వేచి చూసే రోజులకు ఎండ్ కార్డ్ పడినట్టే కనిపిస్తుంది. కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమాను నాగార్జున సైలెంట్‌గా సెట్స్ పైకి తీసుకెళ్లారు. కోలీవుడ్ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై స్వయంగా నాగార్జున గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. గతేడాది ఎలాంటి హడావుడి లేకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించిన మేకర్స్, అప్పటి నుంచి సీక్రెట్‌గా షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు పోస్టర్ గానీ, కాన్సెప్ట్ వీడియో గానీ విడుదల చేయకపోవడం విశేషం. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. టాకీ పార్ట్ దాదాపు పూర్తి దశకు చేరుకున్నట్టు సమాచారం. షూటింగ్ పూర్తయ్యే వరకు కూడా సీక్రెట్ గా ఉంచాలన్నది నాగార్జున ప్లాన్. అందుకే మేకర్స్ ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వడం లేదు. అయితే సమ్మర్ చివరికి చిత్రీకరణ పూర్తి చేసి, దసరా టార్గెట్‌గా గ్రాండ్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. సరైన సమయానికి రిలీజ్ డేట్ ప్రకటించేలా నాగ్ ప్లాన్ చేసుకుంటున్నారు. టైటిల్ కూడా అప్పుడే అనౌన్స్ చేయనున్నారని సమాచారం.

అయితే లాటరీ కింగ్ అనే టైటిల్‌ను కూడా పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. అదే సమయంలో చిత్రంలో నాగార్జునకు జోడీగా టబు నటించనున్నట్టు ఇటీవల ఆయన కన్ఫర్మ్ చేశారు. వీరిద్దరి మధ్య రొమాంటిక్ యాంగిల్ కూడా ఉండనున్నట్లు సమాచారం. నాట్యం ఫేమ్ సుస్మితా భట్ మరో హీరోయిన్‌గా ఎంపికైనట్టు ప్రచారం సాగుతోంది. కథ ఆధారంగా నాగ్ మూడు వేర్వేరు గెటప్స్‌లో కనిపిస్తారని, మొత్తం ముగ్గురు హీరోయిన్లు ఉంటారని టాక్. జోనర్ విషయానికి వస్తే యాక్షన్, ఎమోషన్స్ ఉన్న కథతో సినిమా రూపొందుతోందట. ఈసారి గ్రాఫిక్స్, వీఎఫ్ ఎక్స్‌లకు దూరంగా రియలిస్టిక్ యాక్షన్ సన్నివేశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది. ప్రేక్షకులు నిజమైన స్టంట్స్‌ను ఇష్టపడుతున్నారని భావించిన నాగ్, అదే స్టైల్‌లో మూవీ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన సినిమాల్లా కాకుండా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సంథింగ్ స్పెషల్‌గా కింగ్ 100 ఉండబోతుందని వినికిడి.

# గీతం యూనివర్సిటీపై నీచ రాజకీయాలు చేయొద్దని హెచ్చరించిన పట్టాభిరాం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** లక్షల మంది విద్యార్థులను కుల మతాలకు అతీతంగా ఉన్నత విద్యావంతు లుగా తీర్చిదిద్ది, వారి జీవితాలను అందంగా మలచిన ప్రతిష్టాత్మక గీతం విశ్వ విద్యాలయంపై నీచ రాజకీయాలు చేయొద్దని టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పట్టాభిరాం గట్టిగా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత నాయకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ఎంతో దూర దృష్టితో ఉత్తరాంధ్రలో ప్రతిష్టాత్మక గీతం ఇంజనీరింగ్ కాలేజీని 1980వ సంవత్సరంలో స్థాపించి నేటి వరకు కొన్ని లక్షల మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారు చేసి దేశానికి అందించారన్నారు. అటువంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థపై తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వైసీపీ నాయకులు నీచ రాజకీయం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ విధంగానే వైసీపీ నీచ రాజకీయాలు చేస్తే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న రెండు అంకెల్లో ఒకటి పోయి కేవలం ఒకే ఒక అంకెకు మాత్రమే పరిమిత మవుతుం దన్నారు. 1981వ సంవత్సరంలో గీతం యాజమాన్యం తమ విద్యా సంస్థ కోసం కొంత భూమిని కొనుగోలు చేయగా మరికొంత భాగం డి ఫారం పట్టా ఉందన్నారు. ఇలా ఉండగా 1997వ సంవత్స రంలో కొందరు వ్యక్తులు గీతం భూములపై అభ్యతరం వ్యక్తం చేయగా అప్పటి ప్రభుత్వం వద్ద గీతం యాజమాన్యం ప్రభుత్వ ధర చెల్లించి సుమారు 71 ఎకరాల భూమిని చట్టబద్ధంగా



క్రమబద్ధీకరించుకొన్నారన్నారు. 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల చేత పలు సర్వేలు చేయించి సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమి గీతం వద్ద ఉందని నిర్ధారించిందన్నారు. ఆ తరువాత 2012లో అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ పోలా భాస్కర్ స్వయంగా పరిశీలించి ఇంకా అదనంగా 36 ఎకరాల డి ఫారం భూమి అక్కడ ఉందని తేల్చారన్నారు. అప్పటి నుంచి ఈ మొత్తం 50 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతం యాజమాన్యం సక్రమ మార్గంలో తమ విద్యా సంస్థకు ప్రభుత్వ ధరకు క్రమబద్ధీకరించాలని పలుమార్లు ప్రభుత్వానికి అభ్యర్ధనలు పంపుతూనే ఉందన్నారు. ఆ ప్రభుత్వ భూమి వేర్వేరుగా చిన్న చిన్న కమతాలుగా ఉన్నందున వాటిలోనికి వెళ్ళడానికి కానీ రావడానికి కానీ గీతం విశ్వ విద్యాలయం రహదారులే అవసరమై నందున అవి ఇతర వ్యాపార వాణిజ్య నివాస అవసరాలు ఎంత మాత్రం పనికి రావన్నారు. ఒకప్పుడు సంవత్సరానికి కేవలం 4 వేల మంది విద్యార్థులు మాత్రమే గీతం విశ్వ విద్యాలయం నుంచి విద్యార్థులు బయటకు వెళ్ళే వారని, ఇప్పుడు ఆ సంఖ్య 10 వేలకు పెరిగిందన్నారు. అందుకే వారి అవసరాల కోసం, విద్యా ప్రమాణాలు పెంచడం కోసమే ఈ భూమిని తమకు క్రమబద్ధీకరించమని గీతం యాజమాన్యం న్యాయంగా కోరుతోం దన్నారు. గీతంలో చదివే విద్యార్థులకు వారి ప్రతిభా పేదరికం ఆధారంగా 10 శాతం నుంచి 60 శాతం వరకు ఫీజు రాయితీ కల్పించటం విద్యార్థుల తల్లిదండ్రులకు బాగా తెలుసన్నారు. కొంత మంది భూ మాఫియా వ్యక్తులు గీతంకు అనుసరించి ఉన్న ప్రభుత్వ భూములను తమ ప్రైవేట్ భూములుగా చిత్రీకరించి ప్రభుత్వాన్ని మోసం చేయాలను కున్నారని కానీ గీతం చైర్మన్ శ్రీ భరత్ నిజాయితీగా వాటిని ప్రభుత్వ ధరకు క్రమబద్ధీక రించాలని కోరుతున్నారన్నారు. 2021వ సంవత్సరంలో నాటి వైసీపీ ప్రభుత్వం గీతంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని కొన్ని కట్టడాలను తొలగించిందన్నారు. ప్రస్తుతం అవి అలానే ఉన్నాయని, ఆ భూమిని చట్ట బద్ధంగా ప్రభుత్వ ధరకు తమకు క్రమబద్ధీకరించాలని గీతం యాజమాన్యం కోరడం పూర్తిగా న్యాయ సమ్మతమన్నారు. వాస్తవాలు గుర్తించి వైసీపీ నీచ రాజకీయాలు కట్టిపెట్టాలన్నారు. గీతం నిజాయతీని, విద్యారంగానికి గీతం చేస్తున్న సేవలను గుర్తించి గీతంను ప్రోత్సహించాలన్నారు. వైసీపీ హయాంలో బీచ్ రోడ్లో పలు సంస్థలకు అడ్డగోలుగా ప్రభుత్వ భూములు కేటాయించారన్నారు. శారదా పీఠానికి అక్రమంగా భూ కేటాయింపులు చేసి అభాసు పాలయ్యారన్నారు. ప్రస్తుతం గీతం రెగ్యులరైజ్ చేయనంటున్న భూమి వారి వ్యక్తి గత అవసరాల కోసం కాదని, గీతం అనేది ఒక విద్యా ట్రస్ట్ అని పేర్కొన్నారు. ప్రస్తుతం గీతం పై నీచ రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకుల పిల్లల్లో చాలా మంది గీతంలోనే చదివి ఉన్నత స్థితి లోకి వచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ మీటింగులో వైసీపీ సభ్యులు చేసిన ఆందోళనను ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ సభ్యులు మేయర్ పోడియంను చుట్టుముట్టి ఘర్షణ వాతావరణం సృష్టించడం క్షమార్హం కాద న్నారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న విశాఖ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ ఎంపి శ్రీభరత్ కి ఉన్న ప్రజాదరణని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు గీతంపై నీచ రాజకీయాలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో గీతం స్థాపించిన తరువాతే నాణ్యత గల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు యెక్కువ మంది తయారవు తున్నారన్నారు. వైసీపీ వారు కళ్ళున్న కాబోదుల్లా వ్యవహరించడం వల్ల వైసీపీ నాయకులకు ఈ వాస్తవం తెలియడం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ దక్షిణ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం : సముద్రాల గురు ప్రసాద్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** అహింసో పరమో ధర్మః అనే నినాదంతో భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకు వచ్చిన గాంధీ మార్గం అనుసరణీయం అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు తవ్వ మోహనరావు ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఉడా కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో జిల్లా కేంద్రంలో గల పలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ భారతీయుల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా నిలిచిన మహాత్మా గాంధీ ఆ తరానికి ఈ తరానికి కూడా పూజ్యనీయులు అని గాంధీజీ చూపిన అహింసా మార్గం భారతీయులకు భగవద్గీత వంటిదని, స్ఫూర్తి ప్రదాత గాంధీజీ నిత్య స్మరణీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షులు తవ్వ మోహనరావు మాట్లాడుతూ గాంధీజీ మన ఆర్యవైశ్యులు కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం కార్యదర్శి బొండా రమేష్, కోశాధికారి ఇమ్మిడిశెట్టి సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు వి.సత్యనారాయణమూర్తి, పూర్వాధ్యక్షులు ముమ్మిడిశెట్టి సత్యనారాయణ, కొల్లా సాయిరాజు, డిమ్స్ రాజు మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా అధ్యక్షులు రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి మాట్లాడుతూ మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులను గాంధీ మార్గంలో ప్రయాణించేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం పట్టణ శాఖ అధ్యక్షులు ప్రసాద్, తోష్నీవాల్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కాశి నాయుడు, ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** ఇటీవల రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్ఆర్ఓ) పై వచ్చిన అవినీతి ఆరోపణలు మరియు వివాదాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ శుక్రవారం ఉదయం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సేవల వేగం, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీసి వివరాలు తెలుసుకు న్నారు. చాలామంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మార్కెట్ విలువ ధ్రువపత్రాలు మరియు భార రహిత ధ్రువపత్రాలు జారీ విషయంలో ఆలస్యాలు ఉన్నట్లు కొన్ని ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సేవల అందజేతను వేగవంతం చేయాలి. పత్రాల ప్రాసెసింగ్ ఆలస్యం కాకుండా చూడాలి. సాధ్యమైనంత వరకు రిజిస్టర్ చేసిన పత్రాలను అదే రోజున ప్రజలకు తిరిగి అందించాలిసేవల అందజేతలో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా సిస్టమ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు అవినీతి రహిత, పారదర్శక, నిరంతరాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో అత్యధిక ఆదాయం సమకూర్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేణిగుంట ఎస్ఆర్ఓ ఒకటి అని పేర్కొన్నారు. గత కొంత కాలంగా ఈ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి, అవసరమైన ప్రక్షాళన చర్యలు చేపట్టిందని తెలిపారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ చర్యలు కూడా తీసుకున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పత్రాలను సకాలంలో స్వీకరించి వేగవంతంగా ప్రాసెస్ చేసే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. ఆ ఆదేశాల అమలులో భాగంగానే ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా, ప్రజలకు అనుకూలమైన, సులభతరమైన విధానాలతో మెరుగైన సదుపాయాలు మరియు మంచి వాతావరణంలో సేవలు అందించాలన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రేణిగుంట ఎస్ఆర్ఓ రాష్ట్రంలో అగ్రశ్రేణి ఆదాయం సమకూర్చే కార్యాలయం కావడంతో, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా విశాలమైన మరియు అనుకూలమైన భవనం కోసం పరిశీలన చేయాలని కూడా సూచించారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ గదిలో అనధికార వ్యక్తుల ఉనికిని గమనించిన కలెక్టర్, ఈ విధమైన చర్యలు కొనసాగితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని సబ్ రిజిస్ట్రార్‌ను హెచ్చరించారు. కార్యాలయ పరిధిలో కేవలం అధికారిక సిబ్బందికే అనుమతి ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక, అవినీతి రహిత మరియు ప్రజాహిత సేవలు అందించడం జిల్లా పరిపాలన యొక్క ప్రధాన కర్తవ్యమని జిల్లా యంత్రాంగం పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.

# భద్రాచలం ఏజెన్సీలో డాక్టర్ పట్టా పొందిన దళిత విద్యార్థి

**- తండ్రి కోరిక నెరవేర్చిన తనయుడు - అంబేద్కర్ ఆలోచన విధానమే లక్ష్యంగా ముందుకు వెళ్లిన హర్ష - ప్రైవేట్ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా, ఒక అంబులెన్స్ ఓనర్‌గా తండ్రి కష్టాలు చూసి డాక్టర్ లక్ష్యంగా కష్టపడ్డ హర్ష**



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంకు చెందిన బాచి పోగు శ్రీనివాస్ భద్రాచలంలో గత 30 సంవత్సరాలుగా బస్టాండ్ వెనుక గల ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పని చేస్తూ, ప్రైవేట్ అంబులెన్స్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తూ, తాను సాధించలేనిది తన లక్ష్యాన్ని తన కొడుకు ద్వారా సాధించాలని ఎంతో కష్టపడి, కొడుకుని చదివిస్తూ చిన్ననాటి నుంచి అతడు ఏ లక్ష్యం చేరుకోవాలో అతనికి చెప్తూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు, తండ్రి మాటే శిరోధార్యంగా తండ్రి లక్ష్యాన్ని చేరుకోవాలని బాచి పోగు సాయి వెంకట హర్ష తనదైన శైలిలో కష్టపడుతూ ఒక దళిత కులంలో పుట్టి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని పాటిస్తూ చదువు తప్ప వేరొకటి ఏదీ ఉండదు మన తలరాతలు మారాలన్న, పేద ప్రజలకు సేవ చేయాలన్న, తండ్రి ఆశయం నెరవేర్చాలన్న కష్టపడి చదవాలన్న ఆకాంక్షతో రాత్రి పగళ్ళు కష్టపడి చదివి ఈరోజు డాక్టర్ పట్టా పొంది, గర్వంగా తన విజయాన్ని తన తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేసిన సాయి వెంకట హర్షను కుటుంబ సభ్యులే కాకుండా, మిత్రులు బంధువులు కూడా అభినందించారు. కొడుకు సాధించిన విజయానికి తల్లిదండ్రులు ఆనందంతో సంతోషంతో కన్నీరు పర్యంతమైనారు.

# సామూహిక ఎలుకల నివారణ లక్ష్యం : ఏడిప రమేష్ రెడ్డి

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** రైతులు పంట పొలాల్లో ఎలుకలను సామూహికంగా నివారించినప్పుడే వరి పైరు సురక్షితంగా ఉంటుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ) రమేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఊరందూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో ఎలుకల నివారణ తగ్గించుటకు బ్రోమో డయోలిన్ 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేయను న్నట్లు తెలిపారు. రైతులు ఎర తయారీకి అవసరమైన నూకలు, నూనె అయ్యే ఖర్చులను రైతులే భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రరెడ్డి, విఏఏ



లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలి


**- రీ సర్వే తప్పులను సరిదిద్దాలి - జాయింట్ ఎల్పీఎంలను తొలగించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

**రాజాం/ విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని రెవెన్యూ రికార్డుల్లో దొర్లిన తప్పులన్నిటినీ సరిదిద్ది, భూ వివాదాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం రాజాంలో నిర్వహించిన చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రికార్డుల సవరణ ప్రక్రియను ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆదేశించారు. గతంలో జరిగిన రీ-సర్వే లోపాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించామని, ఈసారి అత్యంత పారదర్శకంగా రికార్డుల ప్రక్షాళన జరగాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, సర్వేయర్లు సంయుక్తంగా ప్రతి భూమిని పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి ఇ-కేవైసీ పూర్తి చేయాలని, వివరాలన్నీ నూటికి నూరు శాతం ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రింటింగ్‌కు పంపాలని తేల్చి చెప్పారు. ఎన్నికలకు ముందు జిల్లా వ్యాప్తంగా 499 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి కాగా, పోర్టింగ్ పూర్తయిన 423 గ్రామాల్లో సుమారు 2.03 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉండగా, వాటిలో 50 శాతానికి పైగానే తప్పులు దొర్లాయని చెప్పారు. ఆ తరువాత జరిగిన రీసర్వేలో కూడా తప్పులు చోటు చేసుకోవడం శోచనీయమని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,896 పాస్ పుస్తకాలను తక్షణమే సరిదిద్ది, ఫిబ్రవరి 10వ తేదీలోగా రైతులకు అందజేయాలని గడువు విధించారు. తప్పులు సరిదిద్దే బాధ్యతను ప్రహసనంలా కాకుండా, అంకిత భావంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పలు సమస్యలకు కారణమైన జాయింట్ ఎల్పీఎంలను సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్




మాట్లాడుతూ, పట్టాదారు పాసు పుస్తకాల్లోని తప్పులను సరిదిద్దడం, సీసీఎల్ఏ ఇచ్చిన తాజా ఆదేశాలపై అవగాహన కల్పించాలని, రీ సర్వే ప్రక్రియపై కొత్త మార్గదర్శకాలు, సర్వే శాఖ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. పాత రికార్డుల్లోని తప్పులను సవరించేందుకు ప్రభుత్వం తాజాగా తహసీల్దార్లు, ఆర్డీవోలకు సుమోటో అధికారాలు కల్పించిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా రికార్డులను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్డీవో ప్రమీల గాంధీ, సర్వే శాఖ ఏడి విజయకుమార్, చీపురుపల్లి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, ఆర్ఎస్‌డిటీలు, డివిజనల్ ఇన్స్పెక్టర్లు, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవం



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రభుత్వ ఆదేశానుసారం నేడు పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా ఆహ్లాదకరంగా ఉన్నాయి. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పోటీపడుతూ పాల్గొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటూ నినాదాలు చేశారు. మనబడి మన భవిష్యత్తు అంటూ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రోజా రాణి మరియు వారి సిబ్బంది ఎస్ఎంసి స్కూల్ చైర్మన్ కోన ఈశ్వరరావు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన గంటా




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# క్రీడలకు ప్రాధాన్యమిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : గంటా




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి చేస్తున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన ఆలిండియా సీనియర్ నేషనల్ ర్యాంకింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలకు శుక్రవారం ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదని పేర్కొన్నారు. భీమిలి మజ్జిపేటకు చెందిన ఎర్రాజీ జ్యోతి పేద కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. పట్టుదలతో శ్రమించి 2025 ఏషియన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు గ్రూప్ -1 ఉద్యోగం, 500 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ప్రోత్సహించిందని తెలిపారు. విదేశాల్లో ప్రఖ్యాతి చెందిన టెన్నిస్ క్రీడ పట్ల ఆసక్తి గల వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారా సానియా మీర్జా, మహేష్ భూపతి, లియాండర్ పేస్ వంటి క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. 19 ఏళ్లుగా పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న అసోసియేషన్‌ను గంటా అభినందించారు. కార్యక్రమంలో మాజీ డీజీపీ నండూరి సాంబశివరావు, పూసపాటి ఊర్మిళ గజపతిరాజు, వి.ఎం.ఆర్.డి.ఎ. జాయింట్ కమిషనర్ కె.రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యాసంస్థ భూములపై రాజకీయమా : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు




**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** గీతం విద్యాసంస్థ ఆదీనంలో ఉండే ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరణ చేయాలనే ప్రభుత్వ నిర్ణయంపై వైసిపీ ఎందుకు రాజకీయాలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. కొన్ని వేలమందికి అధునాతనమైన విద్యను అందిస్తూ దేశ, విదేశాల్లో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడుటకు కావలసిన ఎడ్యుకేషనల్ స్కిల్స్‌ను అందించే గీతం విద్యా సంస్థపై కొంత మంది పనిగట్టుకొని విషప్రయోగం చేస్తున్నారని దుయ్యభట్టారు. గీతం విద్యాసంస్థకు మధ్యలో పీనుగులాగా ఉండే భూమిని ఆసంస్థ ఉపయోగించడం వలన వైసిపీకి వచ్చే నష్టం ఏమిటని ప్రశ్నించారు. అవి ప్రజోపయోగానికి ఉపయోగపడవని అన్నారు. ఆస్థలం విద్యాసంస్థకు మధ్యలో ఉండటం వలన క్రమబద్ధీకరణ చేసినట్లుయితే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. రాష్ట్రంలో టాప్ ఐదులో ఉండే యూనివర్సిటీలో గీతం ఒకటని అన్నారు. కొన్ని వేల మందికి విద్యను అందించడం, ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నతమైన స్థాయిలో విద్యార్డులు స్థిరపడుటకు, అభివృద్ధి చెందుటకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్ని అవసరాలను దృష్టిలో పెట్టుకొని జీవీఎంసీ నిర్ణయించిన ధరకు క్రమబద్ధీకరణ చేయాలనే నిర్ణయం శుభపరిణామమని అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని గీతంకి అప్పనంగా ఇవ్వడం లేదనే విషయాన్ని వైసీపీ గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆసంస్థ యొక్క ప్రజోపయోగాలకు ఏ విధంగా ఉపయోగ పడతాయానే ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందనే విషయం వైసిపీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. అనవసరమైన డిబేట్లు పెట్టి ప్రజల్లో చులకన కావొద్దని 11 నుండి ఇంకా దిగజారుతారని గంటా నూకరాజు అన్నారు.

# వైద్యాధికారి డాక్టర్ రాకేష్ సేవలు ప్రశంసనీయం



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** గత 3 సంవత్సరాల నుండి భద్రాచలం ఆయుష్ విభాగంలో ఎనలేని సేవలు అందించి ఏజెన్సీ ప్రజలకు దగ్గరై ఆయుష్ సేవలను పల్లె పల్లెలోకి చేరేలా కృషి చేసిన వైద్యధికారి డా.రాకేష్ బదిలీ మీద వేరే ప్రాంతానికి వెళ్లిన ఆయన చేసిన సేవలకు భద్రాచలం ప్రాంత ప్రజలు ఎప్పుడు తలచుకుంటూనే ఉంటున్నారని భద్రాచలం ప్రజలు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన సేవలకు గాను ఖమ్మం జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫార్మాసిస్ట్ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు గంగిశెట్టి వీరయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఎన్నో అవార్డులు భవిష్యత్తులో వైద్యధికారికి దక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు. డాక్టర్ లావణ్య డాక్టర్ అరుణ డాక్టర్ వెన్నెల డాక్టర్ ఉషారాణి డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మహేష్ గౌడ్, ఎస్ అరుణ ఫార్మసిస్టులు రత్నావళి రామకృష్ణ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో సమగ్ర ఉద్యమశీలతపై కార్యశాల





**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో మెకానికల్ విభాగం మరియు ఎంటర్ప్రెన్యూర్ సెల్ ఆధ్వర్యంలో యువతకు పారిశ్రామిక రంగాలలో నైపుణ్యాలు ఎంపిక దిశగా సమగ్ర అవగాహనలపై కార్యశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డా.రీతూ మైతీ (సీనియర్ ఇంజినీర్, సి టి టి సి,భువనేశ్వర్) హాజరై, విద్యార్థులకు ఉద్యమశీలత (ఎంటర్ప్రెన్యూర్షిప్) పై సమగ్ర అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్లో ప్రతీ విభాగానికి సంబంధించిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం, ఎమ్ఎస్ఎంఈ అనే స్కిల్ డెవలప్మెంట్ సంస్థ అందించే అద్భుతమైన అవకాశాలను వివరిస్తూ, ప్రతీ విద్యార్థి ఉద్యోగం కోరేవాడిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వ్యక్తిగా మారాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, అంకుర పరిశ్రమలు అంటే ఏమిటి? విద్యార్థులకు వినూత్నమైన ఆలోచన రావడం వలన అది పరిశ్రమ నుంచి మార్కెట్ వరకు ఎటువంటి అభివృద్ధిని తీసుకొస్తుందని, ఇన్నోవేషన్, స్కిల్ డెవలప్మెంట్, రిస్క్ టేకింగ్, లీడర్షిప్ క్వాలిటీస్ వంటి పద్ధతులను వివరిస్తూ, ప్రభుత్వ సహాయ పథకాలు, ఎంఎస్ఎంఈ, స్టార్ట్ అప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి ట్రైనింగ్ సంస్థల్లో అవకాశాలను వివరిస్తూ, టెక్నికల్ నాలెడ్జ్‌ను వ్యాపారంగా మార్చుకునే విధానంను పూర్తిగా విశదీకరించారు. కళాశాల ప్రధాన సంచాలకులు అయిన డా. మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఉద్యోగం విలువ మరియు వ్యాపార రంగాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చదువుతో పాటు టెక్నికల్ నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.డి వి రామమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనలో ఉన్న సహజ సామర్థ్యాలను గుర్తించి వాటిని విద్య రంగానికి అమలు పరచడం వలన నూతన ఆవిష్కరణలకు దోహదపడతాయని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ విభాగాధిపతి సిహెచ్ వెంకటలక్ష్మి సమన్వయం చేశారు. ఆమె ఉద్యోగ రంగానికి కావలసిన నైపుణ్యం ఇంజనీరింగ్ దశలోనే మంచి ట్రైనింగ్ కోర్సుల్లో నేర్చుకొని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కలలు సాకారానికి నిర్దిష్టమైన ప్రణాళిక అవసరం

## - డిఆర్డిఏ పథక సంచాలకులు శ్రీనివాస్ పాణి




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కలలు సాకారం చేసుకునేందుకు నిర్దిష్టమైన లక్ష్యము, ప్రణాళికతో పనిచేయాలని డిఆర్డిఏ పథక సంచాలకులు శ్రీనివాస్ పాణి అన్నారు. విజన్ బిల్డింగ్ మాడ్యూల్-3 పై జిల్లాస్థాయి శిక్షణా ముగింపు కార్యక్రమం ఏపీఎం నారాయణరావు ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఒకరి కోసం అందరు, అందరి కోసం ఒకరు అనే భావనతో పని చేయాలన్నారు. మేనేజ్మెంట్ స్కిల్స్ మహిళలకు ఎక్కువగా ఉంటాయని, మహిళలు ఏ పాత్ర పోషించినా విజయవంతం చేయగలరన్నారు. గ్రామ స్థాయిలో మంచి వాతావరణంలో శిక్షణలు నిర్వహించి, సంస్థలు బలోపేతానికి కృషి చేసి తద్వారా సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకొనే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.చిరంజీవి, శిక్షకులు శేషగిరిరావు, అరుణ, ఏపీఎంలు అచ్యుత్, శ్రీనివాస్, సులోచన, రత్నకుమార్, వెంకటరమణ, సీసీలు, అకౌంటెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘన నివాళి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సి. హెచ్.రమేష్ కుమార్ పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. అహింసే ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముని సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించే వేదిక "ప్రజా దర్బార్" రాష్ట్ర మంత్రి "కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరంలో గల పార్టీ కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ చక్కని వేదికని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సేర్ఫ్, ఎన్నారై వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల నుంచి వారి సమస్యలను మంత్రికి విన్నవించుకునేందుకు క్యూ కట్టారు. ప్రతి ఒక్కరి గ్రీవెన్స్ స్వీకరించి ఆ సమస్యలను ఓపిగ్గా మంత్రి కొండపల్లి విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చాలా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం అవుతున్నాయని, ఇంకా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు, తద్వారా వాటిని పరిష్కరించేందుకు ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజా దర్బార్‌కు మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 14 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 20 లక్షల 953 రూపాయల చెక్కులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, వైకుంఠం ప్రదీప్ కుమార్, సీరంరెడ్డి రాంకుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు

**- కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పని చేయండి - పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలు తెలుసుకోవడమే కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల ప్రధాన లక్ష్యం - నేతలు - అపోహలు వీడి ఏ సమస్య వున్నా తన దృష్టికి తెండి పరిష్కరిస్తాను - ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేసే వారే నాయకులు - మాసానికి ఒకధప కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తాను - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలి - టిడిపి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**కొడవలూరు /కోవూరు, (రాజధాని వార్తలు):** టీడీపిలో ఉన్న వారంతా కుటుంబ సభ్యులుగా ఉండి ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని, టీడీపికి పట్టుకొమ్మలు కార్యకర్తలు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరులో టీడీపి ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకేమండలం వారీగా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు లోకేష్ వరకు సంక్షేమం, అభివృద్ధే తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాలలోకి వచ్చినట్టు ఆమె పేర్కొన్నారు. మండలంలో టీడీపీ నాయకులందరూ ఐకమత్యంగా ఉంటూ ఇక్కడ మరో పార్టీకి అవకాశం లేదు అన్నట్టుగా కలిసి కట్టుగా వుండాలని సూచించారు. నాయకుల మధ్య అనైక్యత అభివృద్ధికి ఆటంకం అన్నారు. కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అండగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. నాయకుల మధ్య ఏమైనా స్వల్ప విభేదాలుంటే కలిసి కూర్చొని పరిష్కరించుకోవాలని కోరారు. తన విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్త కూడా నాయకుడినని, కార్యకర్తలకు ఏ సమస్య వున్నా స్థానిక నాయకుల దృష్టికి తేవాలని తెలిపారు. అలా కానీ పక్షంలో నేరుగా తన వద్దకు రావచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కార్యకర్తలను కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులని పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టం తనకు తెలుసన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాటలతో సమావేశానికి హాజరైన కార్యకర్తలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, మత్స్యకార సేవలలో తదితర సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకులు మరియు కార్యకర్తలను కోరారు. అలకలు వీడి నాయకులు అందరూ ఐకమత్యంగా తనకు అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిడిపి నాయకులు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ జివిఎన్ శేఖర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సిద్ధు, మండల రైతు సంఘం అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ఎల్లాయపాలెం గుండాలమ్మపాలెం సొసైటీల అధ్యక్షులు వంశి రెడ్డి, వినీల్ రెడ్డి, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కరకట మల్లికార్జున, బూలోకం విజయ కుమార్, ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, టిడిపి నాయకులు చెక్క మదన్, సతీష్ రెడ్డిలతో పాటు యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లు పలువురు ఉన్నారు.

## ఆశక్తికరంగా ఎడ్ల పరుగు ప్రదర్శన

### - డిసిసిబి చైర్మన్, బొడ్డులు ప్రారంభం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తెలుగు సాంప్రదాయ క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమని డిసిసిబి చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. శ్రీ భ్రమరాంబికా సమేత మహా లింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా జి.మేడపాడు గ్రామంలో రైతు అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనుబాబు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ రైతులు ఎంతో ఆసక్తికరంగా పశు సంపదను ఆరోగ్యకరంగా కాపాడుతూ వాటిని నిరూపించేలా ఎడ్ల పరుగు ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి తెలుగు రైతు సాంప్రదాయాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. కాగా ఉదయం 7.30 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన ప్రదర్శనలో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఎడ్లకు పరుగు పందాలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి మలిరెడ్డి వీరేంద్ర ఎడ్లు (జి మేడపాడు) కైవసం చేసుకున్నారు. రెండు, మూడు బహుమతులు కోర తేజచౌదరి ఎడ్లు (గుమ్ములేరు), కైవసం చేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి పందురు శ్రీను ఎడ్లు (సామర్ల కోట), రెండవ బహుమతి కోరా తేజ చౌదరి ఎడ్లు (గుమ్ములేరు), మూడో బహుమతి మాగపు రాంబాబు ఎడ్లు (తిరుమలి), నాలుగో బహుమతి కుంచెం మనోజ్ రామలింగేశ్వర ఎడ్లు (కాపవరం), ఐదో బహుమతి భవిరిశెట్టి మణి ఎడ్లు (వన్నేపూడి) లు కైవసం చేసుకున్నారు. విజేతలకు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), రాజమండ్రి అర్బన్ డవలప్మెంట్ చైర్మన్ బొడ్డు అనంత వెంకట రమణ చౌదరి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్దాపురం నియోజకవర్గ తెదేపా పరిశీలకులు బోళ్ల వెంకట రమణ, జిల్లా జనసేన నాయకులు పిట్టా జానకి రామారావు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ, తోటకూర శ్రీనివాస్, పాలకుర్తి బ్రహ్మాజీ చౌదరి, అడబాల కుమార్ స్వామి. పాలకుర్తి భవనారాయణ, పాలకుర్తి చినబాబు జానా వెంకట్రావు, కంచుమూర్తి రాజన్న పాల్గొన్నారు. ఎడ్లు పరుగు ప్రదర్శన కమిటీ అధ్యక్షులు నున్న సుధాకర్ తెదేపా గ్రామ అధ్యక్షులు గోలి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan